క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలి

- మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం
- జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి రూరల్, అక్టోబర్ 23 : విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని మున్సిపల్‌చైర్మన్ ఎడ్మ సత్యం సూచించారు. బుధవారం పట్టణంలోని ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనను బ్యాండ్ మేళాలతో స్వాగతించారు. అనంతరం మహాత్మాగాంధీ, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయప తాకం, క్రీడాప తాకం, ఎంజేపీ పాఠశాలల ప తాకాలను ఆవిష్కరించారు. కల్వకుర్తి ఎం జేపీ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విద్యలో, క్రీడలలో చక్కటి గుర్తింపు సాధించిందని వివరించారు. జిల్లాస్థాయి క్రీడాపోటీలలో ఉమ్మడి జిల్లాపాఠశాలల నుంచి క్రీ డాకారులు పాల్గొంటున్నట్లు గురువారం నుంచి శనివారం వరకు క్రీడలు నిర్వహించన్నారని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌సీవో వెంక టయ్య డీ, డీఈ బ్లూవో అలీ, ప్రిన్సిపాల్ నాగమణి, ఉషారాణి, మాజీ ప్రిన్సిపాల్ కేశవులు, పీఈటీలు, విద్యార్థులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాటం

మాట్లాడుతున్న టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస్‌రావు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 23 : ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో రాజీలేని పోరాటం చేస్తామని టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా కోఆపరేటీవ్ కార్యాలయ సమావేశ మందిరంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం(టీజీవో) నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. టీజీవో సెంట్రల్ కమిటీ ప్రతినిధి పరమేశ్వర్‌రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్‌రావును ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్లుగా ఎండీ ఖాజా మైనొద్దీన్, నాగరాజు, వైస్ ప్రెసిడెంట్లు గా శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, రాజేశ్‌కుమార్, లేడీ వింగ్ వైస్ ప్రెసిడెంట్‌గా జయమ్మ, సెక్రెటరీ సంజీవ, జాయింట్ సెక్రట రీగా ఎండీ ఖా జావసుద్దీన్, భరత్‌కుమార్, రవీందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. మహిళా విభాగం జాయింట్ సెక్రట రీగా లలిత, ట్రెజరర్‌గా రాజు, ఆర్గనైజింగ్ సెక్రట రీగా ఎండీ యూనుస్, అమర్‌సింగ్, పబ్లి సిటీ సెక్రట రీగా ప్రతాప్, ఆఫీస్ సెక్రటరీగా ఎండీ జహంగీర్‌లను ఎన్నుకున్నారు.

జీవో 29తో బహుజన ఉద్యోగులకు అన్యాయం

నాగర్‌కర్నూల్ అంబేద్కర్ కూడలిలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 23 : రాష్ట్రప్రభుత్వం తీసు కొచ్చిన జీవో29తో అన్యాయం జరుగుతుందని బహుజన ఉద్యోగులు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో జీవో పత్రాలతో నిరసన చేపట్టారు. అటుకేంద్రం ఈడబ్ల్యూఎస్ పేరుతో అన్యాయం చేస్తుండగా, జీవో3తో దళితులకు అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం 29తో అన్యాయం చేసేందుకు పూనుకోవడంపై మండిపడ్డారు. జీవో 29తో భవి ష్య త్తులో బీసీలకు ఉద్యోగాలు దక్కేఅవకాశం లేకుండా పోతుందన్నారు. జీవో 55 ప్రకారమే ఉద్యోగాల రిక్రూ ట్‌మెంట్ జరగాలన్నారు.

చెంచుల్లో మార్పునకు కృషి

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 23 : ఆదివాసీ జీవితాల్లో మార్పుకోసం నైస్ స్వచ్ఛంద సంస్థ కృషి చేస్తున్నదని నిర్వాహకుడు పూర్ణచందర్‌రావు అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రపెంటలో చెంచు, గిరిజన కుటుంబాలకు ఒకొక్కరికి 25కేజీల బియ్యం,14 పప్పు తదితర సరుకులను పంపిణీ చేశారు. ఎర్రపెంట సంపూర్ణంగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

తేది: 24-10-2024

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు శ్రీమతి కోటగిరి సాయిలీల తండ్రి కోటగిరి శ్రీను (భర్త కొంగర వెంకటేష్), నివాసం ఇంటి నెం. 19-105/1, మారుతి నగర్, అచ్చంపేట పట్టణం మరియు మండలం గారు అచ్చంపేట టౌన్‌లో గల సర్వే నం.381 మరియు బ్లాక్ నెం.17లో ఇంటి 21-89/2 వైశాల్యం 137.00చ॥. ఇందుకు సమానమగు 115.08 చ॥మీ॥ గల ఇంటిని దాన సెటిల్మెంటు దస్తావేజు నెం. 2795/2024 పొందినారు. దాన సెటిమెంట్‌దార్ల అమ్మకందారు శ్రీమతి కారంచేటి రాములమ్మ భర్త కారంచేటి అనంతచారి గారి దగ్గర 1866/2024 తేది: 18-06-2024 రోజున కొనుగోలు చేసి అచ్చంపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అట్టి ప్లాటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు 1335/1991, తేది: 26-07-1991 గలదు. తేది: 09-06-2024 రోజున నా క్లయింటు యొక్క దానసెటిల్మెంటుదార్ల అమ్మకందారు అయిన కారంచేటి రాములమ్మ హైదరాబాద్ నుండి అచ్చంపేటకు ఆర్.టి.సి బస్సులో వచ్చుచుండగా పోయినది. ఒకవేళ సదరు డాక్యుమెంట్ అసలు దస్తావేజు ఎవరైన కలిగి ఉన్నచో ఈ ప్రచురణ తేది నుండి (7) రోజులలో ఈ దిగువ సంతకందారుని వద్ద సంప్రదించగలరు.

జి. రాజేందర్, అడ్వకేటు,
అచ్చంపేట పట్టణం, నాగర్‌కర్నూల్ జిల్లా.
సెల్: 9440231223

శ్రీశైలంలో స్వర్ణరథోత్సవం

శ్రీశైలం, అక్టోబర్ 23 : శ్రీశైలం మహాక్షేత్రంలో మల్లికార్జునస్వామికి ఆరుద్ర నక్షత్ర ప్రత్యేక పూజలు నిర్వహించడంతోపాటు స్వర్ణర థోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఈవో చంద్ర శేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం అర్చక వేదపండితులు పంచామృతా భిషేకాలు, వివిధ రకాల ఫలోదకాలు, శుద్ధ జలాలతో స్వామివారిని అభిషేకించారు.

వెండి వస్తువుల విరాళం

శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్ల నిత్య పూజా కైంకర్యాలలో వినియోగిం చుకు నే దుకు హుజూర్‌నగర్ హైదరాబాద్‌కు చెందిన అద్దంకి నరసింహారావు దంపతులు వెండి వస్తువులను విరాళంగా ఇచ్చారు. విరాళంగా 900 గ్రాముల బరువు గల బిందెలు2, 1 కేజి 665 గ్రాముల బరువు గల గంధా క్షు 5 గిన్నెల సెట్‌ను సమర్పించినట్లు అధికారులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ప్లాటు అమ్మబడును

టీచర్స్ కాలని హౌస్ బిల్డింగ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, వనపర్తి టౌన్‌కు సంబంధించిన ప్లాటు నెం.96, సర్వే నెంబరు 1136 DTCP Layout కు సంబంధించిన ఈ ప్లాటును సొసైటీ వారు అందరి సమ్మతముతో వేలం వేసి అమ్మబడుచున్నది. కావున ఆసక్తి గల వారు తేది 28-10-2024 సోమవారం నాడు ఉ॥ 11-00 గంటలకు వేలం పాటలో పాల్గొనగలరు.

వివరాలకు సంప్రదించండి :
సొసైటి సభ్యులు
9441167447
7702546708
9440737106

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

భూ సేకరణ సర్వే వేగవంతం చేయాలి

- ప్రతివారం సమీక్ష నిర్వహించాలి
- కలెక్టర్ బదావత్ సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 23 : సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ సర్వేను వేగవంతం చేయాలని, ప్రతివారం సర్వే పనులపై సమీక్ష నిర్వ హించి నిర్ణీత సమయంలో పూర్తికాకుంటే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. పాలమూరు-రంగారెడ్డి, మహా త్మాగాంధీ కల్వకుర్తి ఎత్తి పోతల పథకంలో భాగంగా ప్యాకేజీ-29లో గల భూసేకరణ సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బుధవారం కలెక్ట రేట్‌లో కేఎల్ఐ, పాల ములు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు పనుల నిర్మా ణానికి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను అదనపు కలెక్టర్ సీతారామారావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అరుణ, సాగునీటి ప్రాజెక్టుల చీఫ్‌ఇంజినీర్ విజయ భాస్కర్‌రెడ్డి, ఎస్‌ఈసత్యనారాయణరెడ్డి, ఈఈలు, డీఈలు, ఆర్డీ వోలు, తాసీల్దార్లు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వ హించారు. జిల్లాలో ప్రాజెక్టు పరి ధిలోని ఉన్న ప్యాకేజీలో భూసేకరణ పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. పీఎల్ఆర్ఐకి మిగిలిన భూముల వివరాలను నెలలోపు పూర్తి చేయాలన్నారు. కేఎల్ఐ ప్యాకేజీ-29లో 132ఎకరాల భూమిసర్వే చేయాల్సి ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పలు పనులపై సంబంధిత శాఖాధికారులు పలురకాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, స్వయంగా తాను సందర్శించి సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి..

నాగర్‌క ర్నూల్, అక్టోబర్ 23: ధరణి సమస్యలను త్వరగా పరి ష్కరించాలని, పెండింగ్ దర ఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సంతోష్ ఆర్డీవో, తాసీల్దార్లను ఆదేశించారు. బుధవారం కలెక్ట రేట్‌లో ధరణి పోర్టల్‌లో పెండింగ్ భూసమస్యలపై సమీక్ష నిర్వ హించారు. రానున్న 15రోజుల్లో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పరిష్కారంలో పొరపాట్లు ఉండరాదని, ఏదైనా దరఖాస్తును తిరస్కరిస్తే అందుకు సంబం ధించి స్పష్ట మైన కారణాలు ఉండాలన్నారు. మీసేవ ద్వారా వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం దర ఖాస్తు చేసుకున్న 1,500 మంది దర ఖాస్తులను వెంటనే పరి ష్కరించాలని ఆదేశించారు. కుల, ఆదాయ, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దర ఖాస్తులను పెండింగ్ లేకుండా ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

రైస్ మిల్లులను తనిఖీ చేయాలి:

జిల్లాలోని ఆయా ప్రాంతాల రైస్ మిల్లులను తాసీల్దార్లు సందర్శించి మిల్లులకు కేటాయించిన ధాన్యం వివరాలతోపాటు ప్రభుత్వం విధించిన గడువు ఈనెల 31వ తేదీలోగా ఎఫ్‌సీఐకి సీఎంఆర్ బియ్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడువులోగా ఎఫ్‌సీఐకి చేరేలా రైస్ మిల్లర్లతో మాట్లాడి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సమా శేంలో కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరిం టెండెంట్లు చంద్రశేఖర్, యూసూ ఫ్‌అలీ, రవికుమార్ నయిమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అవినీతిపై మౌనం వీడాలి

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న బీఎస్పీ నాయకులు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 23 : మున్సిపాలిటీలో జరి గు అవి నీతిపై ఎమ్మెల్యే, ఎమ్మె ల్సీలు మౌనం వీడాలని బీఎస్పీనాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్య క్షుడు రాంచందర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ చేసి దోషులపై చర్యలు తీసుకోవాలని గతంలో వినతి పత్రం అందజేశామని, రెండు వారాలు కావస్తున్నా ఎలాంటి స్పందన లేకపోవడంపై మండిప డ్డారు. ఈ విషయంపై ఎమ్మెల్యే, ఎమ్మె ల్సీలు, ఎంపీలు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే విచారణ చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పృథ్వీరాజ్, కల్యాణ్, నాగేశ్, మధు, బాలనాగయ్య, శ్రీనివాసులు, శివరాజ్, రమేశ్, నాగరాజు, బాలయ్య, రాజశేఖర్, శాంతయ్య, మధు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లింగాల ఎస్సైగా నాగరాజు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 23 : లింగాల ఎస్సైగా నాగరాజు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన జగన్‌మో హన్ వనపర్తి జిల్లా వీఆర్‌కు బదిలీకాగా మహబూ బ్‌నగర్ ఎస్పీ కార్యాలయంలో వీఆర్‌లో ఉన్న నాగరాజు లింగాల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను ఏఎస్సై శ్రీనివాసులు, హెచ్‌సీ వెంకటయ్య, రైటర్ ప్రతాప్ సన్మానించారు.

వాటర్‌మెన్‌లకు అవగాహన

పెద్దకొత్తపల్లి/ కోడేరు, అక్టోబర్ 23 : మంచి నీటిని సర ఫా చేస్తున్న వాటర్‌మెన్‌లకు బుధవారం పెద్దకొత్తపల్లి రైతువేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయ తీ పరిధిలో పనిచేస్తున్న వాటర్‌మెన్‌లకు ఆర్‌డబ్ల్యూఎస్ శివ శంకర్ అవగాహన కల్పించారు. కోడరులో రైతువేదిక భవనంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మిషన్ భగీరథ పథకం మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమంలో రెండోరోజు కొనసాగింది.కార్యక్రమంలో ఏఈలు బాల్‌రాజు, అంజ డ్రిషా తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 23 : నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు బుధవారం ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి జిల్లా కేంద్రంలో చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరంతరం ప్రజాశ్రేయస్సుకోసం పనిచేస్తున్నామన్నారు.

వడ్డేమాన్‌లో కంటివైద్య శిబిరం

బిజినేపల్లి, అక్టోబర్ 23 : మండలంలోని వడ్డేమాన్‌లో శంకర నేత్ర కంటి వైద్యశాల చెన్నై ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరం నిర్వ హించారు. నిరంజనీదేవి, రాంచంద్రారెడ్డి సహకారంతో చేపట్టిన ఈ శిబిరంలో పరీక్షలు నిర్వ హించగా, ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి సందర్శించారు. కార్యక్రమంలో సుదర్శన్ గౌడ్ నగేశ్, పర్వ తాలు తదితరులు ఉన్నారు.

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడం తగదు

చార కొండ, సెప్టెంబర్ 23 : తెలుగు విశ్వ విద్యాలయానికి ఉన్న పొట్టి శ్రీరాములు పేరును తొల గించి సురవరం ప్రతా ప్‌రెడ్డి పేరు మార్చడం తగదని ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తాసీల్దార్ సునీతకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అంజయ్య, రమేశ్, శ్రీను పాల్గొన్నారు.

అంజన్న ఉత్సవాలను సక్సెస్ చేయాలి

అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చం పేట, అక్టోబర్ 23 : ఆంజనేయస్వామి ఉత్సవాలను విజయవంతం చేయాలని అచ్చం పేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరారు. నవంబర్ 2 నుంచి 5వ తేదీ వరకు స్వామివారి సన్ని ధిలో హనుమాన్ దీక్ష మాలాధారణ ఉంటుందన్నారు. పదర మండలం మద్దిమడుగు పబ్బతి ఆంజ నేయ స్వామి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్, ఆహ్వానపత్రికలను బుధవారం అచ్చం పేటలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయచైర్మన్ రాములునాయక్, కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నాం

బల్మూరు, అక్టోబర్ 23 : అన్ని రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని కొండనా గులో గ్రామ పంచాయతీ, ముస్లిం మైనార్టీ కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ పది నెలల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న బీసీ వసతి గృహాన్ని పరి శీలించారు. నాబార్డు నిధులతో మార్కెట్ యార్డు నిర్మాణానికి ఏర్పాటు చేసిన శిలా ఫలకం దిమ్మెను మంగళవారం రాత్రిగుర్తు తెలియనివ్యక్తులు ధ్వంసం చేయగా.. కొండనాగుల గ్రామ కార్యదర్శి మధు పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశారు. కార్య క్రమంలో వెంక టయ్య, కాశన్న యాదవ్, శ్రీపతిరావు, అరుణ, పద్మ, రాంప్రసాద్, మోహన్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, నర్సిం హారావు, చంద్రమో హన్, శ్రీను, పాపమ్మ, మశన్న, అశోక్, ఆనంద్‌గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు నిరంజన్ గౌడ్, ఖదీర్, మహి ముద్, వెంక ట్రేశ్వర్‌రెడ్డి, విష్ణు, బాలయ్య, గంగాధర్, నర్సింహ, బాలరాజు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివా సరెడ్డి, ఎంపీడీవో రాఫువులు, ఏఈ శ్రీనివాసులు, ఎంపీవో నర్సిరెడ్డి పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 23 : చదువుతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని గౌతమి డిజిటల్ టెక్నాలజీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో మనో హల్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, డైరెక్టర్ రాజేశ్, శరత్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. లింగాల మండలంలోని మగ్దూంపూర్‌కు చెందిన కాశయ్యకు అచ్చంపేట క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

కోళ్ల పందెం స్థావరాలపై పోలీసుల దాడులు

- 20 ద్విచక్రవాహనాలు 10 కోళ్లు స్వాధీనం
- పందెం రాయుళ్ల పరార్

పోలీసులకు పట్టుబడిన ద్విచక్రవాహనాలు

కోడేరు, అక్టోబర్ 23 : మండలంలోని బాడుగదిన్నె శివారులో కోళ్లపందెం స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి 20 ద్విచక్రవాహనాలు 12కోళ్లను స్వాధీనం చేసుకున్న ఘటన బుధవారం సాయంకాలం చోటు చేసుకున్నది. కొల్లా పుల్ సీఐమహేష్, ఎస్ఐ గోకారి కథనం ప్రకారం.. బాడుగదిన్నె శివారులో గతకొంత కాలంగా పెద్దఎత్తున కోళ్లపందెం నడుస్తున్నట్లు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు 100కు ఫోన్ చేయడంతో పాటు పోలీసులకు సమాచారంతో ఎస్సీఆదేశాల మేరకు కొల్లాపూర్, కోడేరు మండలాల పోలీసులు మూకుమ్మడిగా మెరుపు దాడులు నిర్వ హించారు. పోలీసుల దాడులను ముందుగానే పసిగట్టిన కోళ్లపందెం రాయుళ్లు త ప్పిం చుకోగా 20 ద్విచక్ర వాహనాలు 12 పందెం కోళ్లను స్వాధీనం చేసు కొని కోడేరు పోలీస్‌స్టే షన్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఇంతపెద్దమొత్తంలో కోళ్లపందెం ఆడటం వాహనాలు పట్టుబడడం కోడేరు మండలం లో ఇదే మొద టిసారి. కాగా గతకొంత కాలంగా మండలంలోని వివిధగ్రామాల పరిసర ప్రాంతాల్లో కోళ్ల పందెంతో పాటు పేకాట కూడా ఆడుతున్నట్లు తెలుస్తున్నది.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ

వెల్దండ, అక్టోబర్ 23 : మండలంలోని తిమ్మి నోనిపల్లి మాజీ సర్పంచ్ రాంచంద్రారెడ్డి అనా రోగ్యంతో హైదరా బాద్‌లోని దవా ఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం దవాఖానకు వెళ్లి ఆయన్ను పరామర్శించారు. ఆయన వెంట సురేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మాజీ సర్పంచ్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి

సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి

కొల్లాపూర్, అక్టోబర్ 23 : సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని జిల్లా షీటీం ఇన్‌చార్జి విజయలక్ష్మి సూచించారు. బుధవారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాతీయ సైబర్ భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సెల్‌ఫోన్‌లో ఆన్‌లైన్‌లో మోసాలు ఎక్కువగా జరుగుతుం టాయని, ఆడపిల్లలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన కూడ ళ్లలో షీటీం పని చేస్తున్నట్లు విద్యార్థులకు వివరించారు. అత్యవసర సమయాల్లో 100కు డయిల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దశరథం, వెంకటయ్య, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

అచ్చంపేట, అక్టోబర్ 23 : అమ్రాబాద్ మండలానికి చెందిన ఖాజా మైనొద్దీన్ కనబడుటలేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బల్మూరు మండలంలో తన బంధువుల ఇంటికి ఈనెల 21న అర్ధరాత్రి వెళ్లాడని బంధువులు తెలిపారు. తర్వాత వెతికినా ఆచూకీ లభించ లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. వివరాలు తెలిస్తే సెల్ : 6281340917లో సంప్రదించాలని కోరారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

వంగూరు, అక్టోబర్ 23 : మండలంలోని దుందుభీ వాగు నుంచి కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన శివకుమార్ తన ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. బుధవారం తెల్లవారు జామున రంగా పూల్ శివారులో గుర్తించిన ట్రాక్టర్‌ను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. యజమానితోపాటు డ్రైవర్‌ను రిమాం డ్‌కు తరలించినట్టు పేర్కొన్నారు.

ఎస్సైకి సన్మానం

చార కొండ, అక్టోబర్ 23 : ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శంషాద్దీన్‌ను బుధవారం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్య క్షుడు బాల్‌రాం గౌడ్, డీసీసీ జిల్లా ఉపాధ్య క్షుడు వెంకటయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీలు లక్ష్మణ్, నర్సిం హరెడ్డి, పీఏసీసీఎస్ డైరెక్టర్ జగన్‌మోహన్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

బల్మూరు, అక్టోబర్ 23 : మండలంలోని కొండనాగులలో కార్మికుల భవన నిర్మాణానికి నిధులను మంజూరు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ, అధికారులకు బుధవారం వినతిపత్రం అంద జేశారు. కార్యక్రమంలో భాస్కర్, బాలయ్య, మహేందర్, వెంకటయ్య, మల్లేశ్, బాలస్వామి, రాములు, శివ, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఇన్‌చార్జి డీసీవోకు అవిశ్వాస లేఖను అందజేస్తున్న డైరెక్టర్లు

పీఏసీసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి నోటీసు

తిమ్మా జీపేట, అక్టోబర్ 23 : మండల కేంద్రంలోని గొరిట పీఏసీసీఎస్ చైర్మన్ జక్కారఘునందన్‌రెడ్డిపై అవిశ్వాస తీర్మానానికి డైరెక్టర్లు సిద్ధమయ్యారు. బుధవారం ఆయనపై అవిశ్వాసానికి ఇన్‌చార్జి డీసీవో ఇందిరను కలిసి లేఖను అందజేశారు. ఈ మేరకు ఏడు గురు డైరెక్టర్లు నోటీసుపై సంతకం చేశారు. పీఏసీసీఎ స్‌లో నిధుల దుర్వినియోగంపై విచారణ చేప ట్టాలన్నారు. లేఖను అందజేసిన వారిలో డైరెక్టర్లు శ్రీరాములు, సీతారాం, నారాయణ, చెన్న శేవులు, శేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, అలివేలమ్మ ఇతర సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు

తాడూరు, అక్టోబర్ 23 : పిల్లను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని జిల్లా బాలల సంరక్షణ అధికారి(డీసీ పీవో)శ్రీశైలం అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టే షన్ సమీపంలో పత్తి పంటలో పనికి వెళ్తున్న బాలకార్మికులను బాలల సంర క్షణ అధికారి, చైల్డ్ లైన్ 1098, పోలీస్ శాఖ, కోనేరు సంస్థ ఆధ్వర్యంలో పట్టు కొని జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఎదుట హాజరుపర్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు బాలల చట్టాలపై అవగాహ